

పర్వతాపూర్ మైసమ్మ





రాజరాజేశ్వరీ దేవిగా కోటమైసమ్మ అమ్మవారు.. దేవరకద్రలో..

కనుల పండువగా ఊరేగింపు

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా శరన్నవరాత్రి వేడుకలు ముగిసిన నేపథ్యంలో ఆయా చోట్ల మండపాల్లో కొలువుదీరిని దుర్గమ్మ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. ఈసందర్భంగా ప్రత్యేకంగా ఊరేగింపులు చేపట్టారు.

- అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో వేడుకలు వైభవంగా సాగాయి.
- జడ్చర్లలో దుర్గామాత శోభాయాత్రలు అలరించాయి. ఈ సందర్భంగా కోలాటాలు, బతుకమ్మ నృత్యాలు ఆకట్టుకున్నాయి.
- భూత్పూర్ పరిధిలో దుర్గామాత ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.
- పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారు రాజరాజేశ్వరీ దేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.



జిల్లాకేంద్రంలో విజయయాత్రలో పాల్గొన్న భక్తులు



హన్వాడలో శోభాయాత్రలో పాల్గొన్న ప్రజలు



మూసాపేటలో దుర్గామాత ఊరేగింపులో సందడి



జడ్చర్ల స్టేషన్‌రోడ్డులో..



భూత్పూర్ పట్టణంలో దుర్గాదేవి ఊరేగింపు



జడ్చర్ల శోభాయాత్రలో అమ్మవారి విగ్రహం



హన్వాడలో దుర్గాదేవి శోభాయాత్ర



రాచాలలో..



నవాబుపేటలో..



జిల్లా కేంద్రంలో అమ్మవారి వాహనసేవలతో విజయయాత్ర



జడ్చర్ల శోభాయాత్రలో మహిళల నృత్యాలు

వైభవంగా విజయ దశమి

సాక్షినెట్ వర్క్: జిల్లా వ్యాప్తంగా శనివారం విజయ దశమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం శమీపూజలు నిర్వహించారు. పెద్దలకు శమీ అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.

- మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శమీ పూజ నిర్వహించారు. ఆలయ చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఈఓ శ్రీనివాస రాజు, సూపరింటెండెంట్ నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.
- దేవరకద్ర మండలం నాగారం గ్రామంలో శనివారం జరిగిన దసరా వేడుకలకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకుని పూజలు నిర్వహించారు.
- చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి ఆలయంలో వద్ద దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. శమీవృక్షానికి పూజలు చేశారు.



జిల్లా కేంద్రంలోని 16 వార్డులో ప్రత్యేక వేషధారణలో చిన్నారులు



దేవరకద్రలో రావణ దహనం



నవాబుపేటలో..



దేవరకద్రలో..



కందూరులో..



మన్యంకొండలో శమీపూజ



అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల..



నాగారంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



బాదేపల్లిలో రావణదహనం



అడ్డాకులలో..



పాలకొండలో..



గంగాపురంలో పల్లకీసేవ



బాదేపల్లిలో..



కురుమూర్తి ఆలయం వద్ద..

క్లుప్తంగా

నేడు పథ సంచలన్

నవాబుపేట: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పథ సంచలన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ శివ తెలిపారు. సోమవారం పథ సంచలన్ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ మైదానం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించి తిరిగి అక్కడే ముగిస్తామని వివరించారు. ముఖ్య వక్తల సందేశం ఉంటుందని పేర్కొన్నారు.

పట్టణంలో వీధి కుక్కలు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- భయాందోళనలో ప్రజలు

అమరచింత: పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కలు రోజు రోజుకు పెట్రేగి పోతున్నాయి. చిన్నారులతో పాటు యువకులపై దాడి చేసి గాయపరుస్తున్నా వాటిని పట్టణం నుంచి తరలించలేక పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో బీసీ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై కుక్కలు దాడి చేశాయి. దీంతో తీవ్రంగా గాయపడిన చిన్నారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించారు. పక్షం రోజుల క్రితం శ్రీకృష్ణ నగర్‌లో ఇద్దరు కుక్కకాటుకు గురయ్యారు. మటన్ మార్కెట్ పరిసరాల్లో కుక్కలు అధికంగా ఉండటంతో ఆటు వైపు ఒంటరిగా వెళ్లాలంటే భయపడే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం

మిడ్జిల్: దసరా వేడుకల సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తిరిగి శనివారం రాత్రి కొడంగల్ రోడ్డు మార్గంలో వెళ్తూ షెడ్యూల్ లేకున్నా తనకు రాజకీయ జన్మనిచ్చిన మిడ్జిల్ మండల కేంద్రంలో ఆయన ఆగారు. ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులతో కరచాలనం చేశారు.



కరచాలనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

అలరించిన క్రికెట్ పోటీలు



శాఖాపూర్‌లో విజేతలను అభినందిస్తున్న గ్రామస్తులు

అడ్డాకుల: శాఖాపూర్, అడ్డాకుల గ్రామాల్లో దసరా పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు అలరించాయి. శాఖాపూర్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీల్లో శివయాదవ్ జట్టు విజేతగా నిలవగా మూర్తినాయుడు జట్టు రన్నరప్‌గా నిలిచాయి. గ్రామ పెద్దలు నగదు పురస్కారాలను అందజేశారు. అదేవిధంగా అడ్డాకులలో జరిగిన అడ్డాకుల ప్రీమియర్ లీగ్‌లో గోల్డెన్ ఈగల్ జట్టు విజయం సాధించింది.



అడ్డాకులలో..

దసరా సందర్భంగా కోళ్ల పంపిణీ

నవాబుపేట: మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారీ దసరా పండుగను పురస్కరించుకుని పిండి వంటలకు సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. అదేవిధంగా ఆదివారం కోళ్లను సైతం ఉచితంగా అందించారు. దాదాపు వెయ్యి కోళ్లను, లిక్కర్‌ను సైతం అందించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నర్సింహచారిని పలువురు అభినందించారు.



స్నేహితుడి కుటుంబానికి చేయూత

కోయిల్‌కొండ: మండలంలోని ఉన్నతపాఠశాలకు చెందిన (2009–10లో పదో తరగతి) పూర్వ విద్యార్థి.. ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన కేశవులు కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో అతడితో పాటు చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబానికి చేయూతనందించారు. ఆదివారం రూ.78వేలు పోగు చేసి వారికి అందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

అడ్డాకుల: మండలంలోని పొన్నకల్ గ్రామానికి చెందిన రాములమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దోనూరు లింగారెడ్డి పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ లలితమ్మ, వెంకటేశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మహావీర్‌సింగ్, రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పిడుగు పడి ఆవు మృతి

దేవరకద్ర: గుడిబండ గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగు పడి ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. సాయంత్రం ఉరుములు మెరుపులతో పాటు వర్షం కురిసిన సమయంలో ఘటన చోటు చేసుకుందని బాధితరైతు, మాజీ సర్పంచ్ కొండారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిడుగుపాటుతో ఆవు అక్కడికక్కడే మృతి చెందిందని వాపోయారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ప్రత్యేక పూజలు

కొత్తకోట రూరల్: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వాసవిమాతకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ నిర్వహకులు, అర్చకులు కలిసి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్వనాథం వెంకటరమణ, గుంత సురేష్, శ్రీనివాసులు శెట్టి, నరేష్ తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

మహబూబ్‌నగర్ రూరల్: క్రిష్టియన్‌పల్లి శివారులోని మహామాయ గౌతమ బుద్ధ విహార్‌లో ధమ్మచక్ర పరివర్తన్ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని అన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. శాంతి సమానత్వ సందేశాన్ని అందించిన బుద్ధుడి మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని అంబేడ్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని గుర్తుచేశారు. నాయకులు ఆదిలక్ష్మయ్య, బాలపీర్, సింగిరెడ్డి పరమేశ్వర్, రాయికంటి రాందాస్, వెంకటేష్, నరసింహా, డాక్టర్ ఆది చైతన్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



ధమ్మచక్ర పరివర్తన్ దివస్‌లో పాల్గొన్న నాయకులు

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతి అందిస్తున్న నాయకులు

దేవరకద్ర: గోపన్‌పల్లిలో దసరా సందర్భంగా రెండు రోజుల పాటు వాలీపోటీలు నిర్వహించారు. గ్రామ నాయకులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఫైనల్‌లో గెలుపొందిన జట్టుకు రూ. 4116 తో పాటు కప్‌ను సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే రన్నర్ జట్టుకు రూ. 3116 తో పాటు కప్ అందించారు.

భవాని అమ్మవారికి వెండి త్రిశూలం బహూకరణ

కొత్తకోట రూరల్: పట్టణంలోని అంబ భవానీ ఆలయంలో భవానీ మాతకు పట్టణానికి చెందిన భవానీ, రషీద్ దంపతులు రెండు కిలోల (రూ.2లక్షల విలువైన) వెండి త్రిశూలం ఆలయ అర్చకునికి అందజేశారు. భవానీ, రషీద్ దంపతులు కొన్నేళ్లుగా ఆలయంలో పని చేస్తున్నారు. ఆలయంలో పని చేస్తూ వచ్చిన వేతనంతో అమ్మవారికి వెండి త్రిశూలం అందజేసినట్టు వారు తెలిపారు. అమ్మవారికి వెండి త్రిశూలం బహూకరించిన దంపతులను ఆలయ నిర్వహకులు, పలువురు అభినందించారు.

